క్లుప్తంగా

ప్రెస్‌క్లబ్ అడ్‌హక్ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి కాకతీయ ప్రెస్‌క్లబ్ అడ్‌హక్ కమిటీని గురువారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అడహక్ కమిటీ కన్వీనర్‌గా నాగపూరి శ్రీనివాస్, కో కన్వీనర్లుగా పాతరాజు రవిభాస్కర్, ఆరెల్లి నరేందర్, బెల్లం తిరుపతి, జల్ది రమేష్, సామల శ్రీనివాస్, ఎడ్ల సంతోష్, తిక్క ప్రవీణ్, బండ మెహన్, కోల్లోజు రంజిత్, పాలకుర్తి మధులను ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అడహక్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని త్వరలోనే ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఎన్నుకొనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో దాదాపు 60 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

నియామకం



మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీని గురువారం మండలకేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా రావిశెట్టి రజిత, ప్రధాన కార్యదర్శిగా పుట్ట స్వప్న, ఉపాధ్యక్షురాలిగా చెక్క స్వప్న, డైరెక్టర్లుగా నీరటి సుధారాణి, కందుల రమ, వనం రాజేశ్వరి, చిలువేరు అయిలక్క, దేవనూరు భాగ్యలక్ష్మి, బండారి మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు కందుల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి పుట్ట మహేందర్, గౌరవ సలహాదారుడు కందుల చంద్రయ్య, చెక్క రవి ముదిరాజ్ సొసైటీ సంఘం అధ్యక్షుడు రావిశెట్టి రమేష్, ఉపాధ్యక్షుడు దేవునూరి సాంబయ్య పాల్గొన్నారు.

దామెరకుంట సర్పంచ్‌గా రఘువీర్

కాటారం: కాటారం మండల దామెరకుంట సర్పంచ్‌గా బాసాని రఘువీర్‌కు తిరిగి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీఓ ఉపేంద్రయ్య తెలిపారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన నిధులను సర్పంచ్ రఘువీర్ నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు పలువురు వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ జరిపారు. అధికారుల విచారణ నివేదిక ఆధారంగా గత కొన్ని రోజుల క్రితం కలెక్టర్ సర్పంచ్ రఘువీర్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ ఉపసర్పంచ్‌కు ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రఘువీర్ కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ పొందారు. కోర్టు ఆదేశాల మేరకు తిరిగి రఘువీర్‌కు సర్పంచ్ బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు అందజేశారు.

తహసీల్దార్‌గా శ్రీనివాస్



మహాముత్తారం: మహాముత్తారం నూతన తహసీల్దార్‌గా మొగిలి శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ మాధవి బదిలీ కావడంతో జిల్లా కేంద్రంలో పని చేసిన శ్రీనివాస్‌ను కలెక్టర్ ఇక్కడికి బదిలీ చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌ను మాజీ జెడ్పీటీసీ మందల రాజిరెడ్డి, స్థానిక ఎంపీటీసీ శ్రీపతి సురేష్ సన్మానించారు.

బాధ్యతల స్వీకరణ



మహదేవపూర్: మండల నూతన తహసీల్దార్‌గా పాలకూర్తి మాధవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శంకర్ ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ కాగా మహాముత్తారం మండలంలో తహసీల్దార్‌గా పనిచేసిన మాధవిని ఇక్కడి బాదిలీపై వచ్చారు.

సైబర్ నేరాలపై అవగాహన



మహదేవపూర్: మండలంలోని కుదురుపల్లి గ్రామంలో షీటీం ఇన్‌చార్జ్ ఎస్సై శ్రీలత, బృందం సభ్యులు సైబర్ నేరాలపై గురువారం అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావొద్దని అన్నారు. విద్యార్థులు, మహిళలు ఇంటర్‌నెట్ వాడకంపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి సైబర్ ఫిర్యాదును నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' పేదలకు వరం

మొగుళ్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరమని జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పోతుగల్లు గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్యాధికారిని నాగరాణి, నవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ నరెడ్ల రమాదేవి కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుందన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' శిబిరం ప్రారంభం

పలిమెల: మండలంలోని నీలంపల్లిలో ఎంపీపీ బుచ్చక్క చేతుల మీదుగా గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరంలాంటిదన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేష్, ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

మహాముత్తారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని జెడ్పీటీసీ లింగమల్ల శారద అన్నారు. గురువారం మండలంలోని పోలారం గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ సరితతో కలిసి జెడ్పీటీసీ ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బండి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల బాపు, పంచాయతీ కార్యదర్శి సంపత్, డాటాఎంట్రీ ఆపరేటర్ మహేష్, వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎమ్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధలు



పలిమెల: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ



మహాముత్తారంలో..

ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

మొగుళ్లపల్లి: వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పాలని టీపీసీసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండలంలోని కొర్కిశాల, అప్పయ్యపల్లి, బద్దంపల్లి మొట్లపల్లి, గుండ్లకర్తి మెట్టుపల్లి గ్రామాలల్లో గండ్ర సత్యనారాయణరావు హాథ్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలతో రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో నియంతపాలన కొనసాగుతుందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు దేశ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి అమలు చేయలేదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ అదానీ, అంబానీలకు కట్టబెడుతోందని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓటేసి గెలిపిస్తే పేదలకు రూ.500కే వంట గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు మితిమీరిపోతున్నాయని ఎద్దేవా చేశారు. తనకు ఓటేసి గెలిపిస్తే భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, మండల మాజీ కోఆపరేటివ్ చైర్మన్ పోలినేని లింగారావు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి సుదర్శన్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఓనపాకల ప్రసాద్, ముఖ్య నాయకులు తక్కళ్లపల్లి రాజు, మండ రవి, ప్రకాష్ రావు, రామేశ్వర్ రావు, రాము, యార రవి, లింగయ్య, ఓదెలు, సాంబయ్య, మొగిలి, శ్రీనివాస్, తిరుపతి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

నిరుద్యోగులపై నిర్లక్ష్యం తగదు



మాట్లాడుతున్న రాజ్‌కుమార్

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై, నిరుద్యోగులపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని ఏబీవీపీ కార్యసమితి సభ్యులు వేల్పుల రాజ్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బంగారు తెలంగాణ కాదు అని లీకేజీల తెలంగాణ అయింది అని అన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వం అండగా ఉండాలని, లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సందీప్, ఉదయ్ కిరణ్, మధుకర్, సునీల్, అజయ్, నితిన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిలకు ప్రభుత్వం పెద్దపీట



కానుకలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

కాళేశ్వరం: ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత అన్నారు. గురువారం కాళేశ్వరంలోని జమా మసీదు వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం తరుపున కానుకలు రాగా, సర్పంచ్, మజీద్ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సదర్ సయ్యద్ అమీన్, నిసార్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాటం



కార్మికులతో యూనియన్ నాయకులు

భూపాలపల్లి రూరల్: రానున్న రోజుల్లో జిల్లా విద్యుత్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని యూనిటైడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి తెలిపారు. గురవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఉద్యోగులు వివిధ సంఘాల నుంచి దాదాపు 40 మంది ఆర్టిజన్స్ సీఐటీయూలో చేరారు. యూనియన్‌లో చేరిన ఉద్యోగులకు స్వామి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల15న ప్రభుత్వంతో జరిగిన ఒప్పందంలో విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీలో నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆర్టిజన్ ఉద్యోగులకు కన్వర్షన్ ఇవ్వాలని, మీటర్ రీడర్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఉద్యోగుల తరపున యూనియన్ ఆధ్వర్యంలో హక్కుల సాధనకు ఉద్యమాలు చేస్తామన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్, నాయకులు ఆంజనేయులు, చంద్రారెడ్డి, కోటి, కొమురయ్య, రాజు, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నివాళి

టేకుమట్ల: మండలంలోని ఎంపేడు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ తల్లిదండ్రుల ప్రథమ వర్ధంతికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం హాజరై నివాళులర్పించారు. ఆయన వెంట కొలిపాక రాజయ్య, సంగి రవి, పింగిళి వెంకటేశ్వర్‌రెడ్డి, బందెల నరేష్, లింగారెడ్డి, కుమార్, సరోత్తంరెడ్డి, అడగాని రామారావు, రఘు, సరోత్తంరెడ్డి, గువ్వాడి లక్ష్మన్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరికి గాయాలు

భూపాలపల్లి రూరల్: విద్యుత్ షాక్‌తో ఒకరికి గాయాలైన సంఘటన భూపాలపల్లి పట్టణ శివారు ప్రాంతమైన మాంటిసోరి పాఠశాల సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం.. పట్టణ సమీపంలో 33 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతు పనులు జరుగుతుండగా ఎల్‌సీ తీసుకున్న విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత కూలీలకు చెప్పకుండానే ఎల్సీ రిటర్న్ ఇస్తూ విద్యుత్ సరఫరా చేశారు. దీంతో పోల్‌పై ఉన్న అనిల్ అనే కూలీ విద్యుత్‌షాక్ గురై తీవ్ర గాయాలపాలయ్యాడు. విద్యుత్‌షాక్ గురైన అనిల్‌ను విద్యుత్ శాఖ అధికారులకు తెలవకుండా జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నట్లు సమాచారం.

అధికారుల పర్యవేక్షణలేక పోవడంతోనే!

అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. మూడు రోజుల క్రితం భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి గ్రామంలో కార్మికుడు పోల్‌పైనా మరమ్మతు చేస్తుండగానే కరెంటు సరఫరా కావడంతో ప్రమాదానికి గురై గాయాలపాలైయ్యాడు. గురువారం అనిల్ ప్రమాదానికి గురికావడంతో విద్యుత్ పోల్స్‌ఎక్కి మరమ్మతు చేయాలంటే భయమేస్తుందని కార్మికులు వాపోతున్నారు.



విద్యుత్ షాక్‌కు గురైన అనిల్

ఇంటింటా ఫీవర్ సర్వే

మంగపేట: మండలంలోని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో రాళ్ల గూడెం గొత్తికోయ కాలనీలో గురువారం ఇంటింటా ఫీవర్‌సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరపీడితులను గుర్తించి వారి నుంచి రక్త నమూనాలను సేకరించి మందులను పంపిణీ చేశారు. కాచి వడపోసిన నీటిని మాత్రమే తాగాలని దోమలు కుట్టకుండా దోమతెరలను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్‌ఎం సీతారావమ్మ, ఆశకార్యకర్తలు రాణి, నాగమణి తదితరులు ఉన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

ములుగు: వాజేడు మండలం పెద్ద గంగారం గ్రామానికి చెందిన గూడపు పద్మ పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి 24 గంటల సమయంలోపే పోలీసులు తిరిగి అప్పగించారు. ఈ మేరకు ములుగు ఓఎస్డీ అశోక్ కుమార్ తన చేతుల మీదుగా గురువారం జిల్లాకేంద్రంలో పద్మకు అందించారు. ఓఎస్డీ తెలిపిన వివరాలు ప్రకారం ఫోన్‌ను పోగొట్టుకున్నట్లుగా గుర్తించిన పద్మ పేరూరు పోలీసులకు ఫిర్యాదు చేశారని అన్నారు. దీనిపై స్పందించిన పేరూరు పోలీసులు నూతనంగా అందుబాటులోకి వచ్చిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్) ద్వారా ప్రయత్నించి సఫలీకతం అయ్యారు. ఏటూర్‌నాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సీఐ శివప్రసాద్ ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సట్టీ మెటీరియల్ అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయి నుంచి ఉత్తమ విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అలాగే వేసవి సెలవుల్లో విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటించి ఇంటి వద్దనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ వెంకన్న, సర్పంచ్ బిక్యనాయక్, అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, ప్రవీన్, లక్ష్మీ, నవీన్, తదితరులు ఉన్నారు.



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అరుణ్

పలిమెల: అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొదని పలిమెల ఎస్సై అరుణ్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా గురువారం మండలంలోని మోదేడు గ్రామంలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై అరుణ్ గ్రామస్తులతో మాట్లాడుతూ.. మావోయిస్టులకు సహకరించిన, ఆశ్రయం కల్పించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అటవీ జంతువులని వేటాడినట్లు తెలిస్తే కేసులు నమోదు చేసి జైలుకి పంపుతామని తెలిపారు. ఎండాకాలం నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పనులకు వెళ్లేవారు వడదెబ్బ తగలకుండా తగిన నీరు తీసుకుంటూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎస్సై-2 శివకుమార్, సివిల్, టీఎస్ఎస్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



చిట్యాల: ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు



భూపాలపల్లి అర్బన్: బియ్యం అందజేస్తున్న సభ్యులు

చిట్యాల: మండల కేంద్రంలోని క్రోసూరుపల్లికి చెందిన గాజ శైలజ భర్త సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి శైలజతో కలిసి 1991-92లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.35 వేల ఆర్థిక సాయం అందజేశారు. పూర్వ విద్యార్థులు నాగేశ్వరరావు, డాక్టర్ నవీన్, పిట్టల రవీందర్, సుబ్బారావు, సాదా నందకుమార్, ఆకుల రవీందర్, సామల రమేష్, కొండ్ర రమేష్, క్యాతం మార్కండేయ, గడ్డి రాజ్ కుమార్, అల్వాల సాంబయ్య, రేణిగుంట్ల మల్లయ్య, భగవతా చారి, నూక అశోక్, వకుల, శ్రీరాములు, అనగాని రవీందర్, గంగాధరి సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని జవహర్‌నగర్‌కాలనీకి చెందిన మంచినీళ్ల రమ భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆధ్వర్యంలో గురువారం పరామర్శించారు. మృతుడి భార్య రమకు రూ.3 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. సభ్యులు సంబరాతి పోచన్న, ప్రవీన్, బాలకృష్ణ, ఉదయ్, ఠాకుర్, నీరజ్, రమేష్, శివకంత్, మెహన్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే కేసులు



కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై అభినవ్

గణపురం: మండలంలోని ప్రజలు గంజాయి సాగు చేసిన, తరలించిన, విక్రయించిన పీడీ యాక్ట్ నమోదు చేస్తానని ఎస్సై అభినయ్ హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గంజాయి పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత గంజాయి, డ్రగ్స్ భారీన పడుతున్న నేపథ్యంలో మత్తు పదార్థాల నియంత్రణ కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేస్తామని తెలిపారు. గణపురం మండలాన్ని గంజాయి రహిత మండలంగా మార్చెందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు.

చలివేంద్రం ప్రారంభం

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల కేంద్రానికి చెందిన ఎక్సెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎక్సెల్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్, శ్రీకాంత్, ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, మాజీ మండల అధ్యక్షుడు మోడెం ఉమేష్‌గౌడ్, కొలెపాక భిక్షపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

సెలవులొచ్చె..!



ఒక సైకిల్‌పై మరో సైకిల్ పట్టుకొని వెళ్తున్న చిన్నారులు

కాళేశ్వరం: 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు పరీక్షలు గురువారంతో ముగియడంతో సెలవులు వచ్చాయి. దీంతో విద్యార్థులు సైకిళ్లు పట్టుకొని మధ్యాహ్నం సమయంలో కనిపించారు. ఒకరి సైకిల్ చెడిపోతే మరోకరి సైకిల్ ఎత్తుకొని ఒకే సైకిల్‌పై తీసుకువెళ్తు మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో 'సాక్షి' కెమెరాకి చిక్కారు.

ఇఫ్తార్ విందు



రేగొండలో ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గండ్ర

టేకుమట్ల/రేగొండ: రేగొండ మండల కేంద్రంలోని మసీదులో గురువారం నిర్వహించిన ఇఫార్ విందులో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు. అలాగే టేకుమట్ల మండల కేంద్రంలోని మసిదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.